## క్లుప్తంగా

### సైబర్ నేరాలపై అవగాహన



సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ రఘువీర్ విష్ణు

**కాకినాడ రూరల్:** మండలంలోని పెనుమర్తి గ్రామంలోని శ్రీకిరణ్ కంటి ఆస్పత్రి వద్ద సంకురాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సరస్వతి విద్యా నిలయం విద్యార్థులకు సైబర్ నేరాలపై పోలీసులు శనివారం అవగాహన కల్పించారు. తిమ్మాపురం పోలీసుల ఆధ్వర్యంలో డీఎస్పీ రఘువీర్ విష్ణు, రూరల్ సీఐ చైతన్య కృష్ణ, ఎస్సై రవీంద్రబాబు తదితరులు డిజిటల్ స్కీన్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన పోలీసులు అధికారులకు సంకురాత్రి ఫౌండేషన్ చైర్మన్ సంకురాత్రి చంద్రశేఖరరావు సాదర స్వాగతం పలికారు.

### అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్లతో నిఘా



గంజాయి తాగుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**కాకినాడ క్రైం:** జిల్లా కేంద్రమైన కాకినాడ, పరిసర ప్రాంతాల్లో గంజాయి, అసాంఘిక కార్యకలాపాల నివారణకు డ్రోన్లతో నిఘా కొనసాగిస్తున్నట్లు ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఏటిమొగ, తూరంగి, జగన్నాథపురం, కాకినాడ పోర్టు పరిసర ప్రాంతాల్లోను, నగరం శివారు ప్రాంతాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలు, పార్కుల్లో నిఘా పెట్టామని వివరించారు. ఈ క్రమంలో గంజాయి తాగుతున్న పలువురు వ్యక్తులను, విక్రేతలను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

### ఎంఎస్ ఆఫీస్‌పై శిక్షణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి రిజిస్ట్రార్ రవీంద్రనాథ్

**బాలాజీచెరువు:** జేఎన్‌టీయూకేలో బోధనేతర సిబ్బందికి ఎంఎస్ ఆఫీస్‌పై రెండు రోజుల శిక్షణ ఇస్తున్నారు. శుక్రవారం ఈ శిబిరాన్ని వర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ వి.రవీంద్రనాథ్ ప్రారంభించి మాట్లాడుతూ నిరంతర అభ్యసన ద్వారా జ్ఞానం పెరుగుతూ ఉంటుందని, ఏదైనా ఒక సంస్థకు డేటా ముఖ్యమన్నారు. కిందిస్థాయి సిబ్బంది డేటా సక్రమంగా నిర్వహిస్తే ఆ సంస్థ విజయవంతంగా ముందుకు సాగుతుందన్నారు. ఎంఎస్ ఆఫీసు టూల్స్‌లో అడ్వాన్స్‌డ్ టెక్నిక్స్ నేర్చుకుని పనిని సులభతరం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీసీ డైరెక్టర్ సుబ్బారావు, సిన్‌టాక్స్ సెల్స్ హెడ్ ఎం.వెంకట్, ఐఐఐ పీటీ డైరెక్టర్ బీటీ కృష్ణ పాల్గొన్నారు.

### బీజేపీ నాయకుల సంబరాలు

**బోట్‌క్లబ్:** మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని కూటమి విజయంపై ఆ పార్టీ నాయకులు శనివారం సంబరాలు చేసుకున్నారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్‌కుమార్ మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వాన్ని అన్ని రాష్ట్ర ప్రజలు అంగీకరిస్తున్నారన్నారు. బీజేపీ నాయకులు గౌతు చిన్న, మొసలగంటి సురేష్ పాల్గొన్నారు.

**జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు**

| | |
|---|---|
| సూపరింటెండెంట్ | 98499 03870, 0884 2302001 |
| సీఎస్ ఆర్ఎంవో | 98499 03871 |
| డీసీఎస్ ఆర్ఎంవో | 98499 03871 |
| ఆర్ఎంవో | 0884 2302003 |
| డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్ | 0884 2302002 |
| అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) | 98499 03873 |

**కరప మండల అధికారుల ఫోన్‌నంబర్లు**

| | |
|---|---|
| ఎంపీడీఓ | 9346790319 |
| తహసీల్దార్ | 9849903908 |
| ఈఓ పీఆర్ ఆర్డీ | 9849352293 |
| మండల ఇంజనీరింగ్ అధికారి | 8886865417 |
| మండల వ్యవసాయాధికారి | 8331056589 |
| ఎంఈఓ–1 | 8008293994 |
| ఎంఈఓ–2 | 8919940656 |
| హౌసింగ్ ఏఈఈ | 7093930450 |
| ఉపాధిపథకం ఏపీఓ | 7093998259 |
| వెలుగు ఏపీఓం | 9959989273 |
| ఎలక్ట్రికల్ ఏఈ | 9440812638 |
| ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ | 9603007219 |
| ఇరిగేషన్ ఏఈఈ | 9704651826 |
| డ్రెయినేజ్‌శాఖ ఏఈఈ | 9963744219 |
| ఆర్అండ్‌బి ఏఈఈ | 9440818530 |
| కరప పీహెచ్‌సీ డాక్టర్ | 8096940176 |
| వేళంగి పీహెచ్‌సీ డాక్టర్ | 9962553545 |
| పశుసంవర్ధకశాఖ ఏడీఏ | 9490047668 |
| నడకుదురు వెటర్నరీడాక్టర్ | 9652547579 |
| వేళంగి వెటర్నరీ డాక్టర్ | 8332973558 |
| అరట్లకట్ట వెటర్నరీ డాక్టర్ | 9494671642 |
| ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ | 9704512131 |
| ఐసీడీఎస్ సూపర్‌వైజర్ | 9492600313 |
| కరప ఎస్ఐ | 9440796557 |
| తాళ్లరేవు ఎక్సైజు సీఐ | 9440902407 |

# సొంతిల్లు సాకారమయ్యేనా!

- నత్త నడకన గృహ నిర్మాణాలు
- అరకొరగా కాంట్రాక్టర్లకు చెల్లింపులు
- వచ్చే మార్చితో ముగుస్తున్న గడువు



కొమరగిరిలో నత్తనడకన సాగుతున్న గృహ నిర్మాణాలు

**కాకినాడ:** పేదల సొంతింటికల సాకారానికి అడుగడుగునా అవరోధం ఏర్పడుతోంది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించిన గృహనిర్మాణ పథకం కొత్త ప్రభుత్వం వచ్చాక నత్తనడకన సాగుతోంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గడువు వచ్చే ఏడాది మార్చితో ముగియనున్న నేపథ్యంలో ఇళ్ల నిర్మాణం పూర్తికాకపోతే పథకం వెనక్కి పోయే పరిస్థితి కనిపిస్తోంది. అదే జరిగితే పేదల సొంతింటికల దూరమయ్యే ప్రమాదం ఉంది. ప్రధానంగా కాకినాడ నగరానికి సంబంధించి దాదాపు 30 వేల మందికి ఇళ్ల స్థల పట్టాలు ఇచ్చారు. వీరిలో సుమారు 16 వేల మందికి కొమరగిరిలో స్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్ల ద్వారా ప్రైవేటు గృహనిర్మాణ సంస్థల ద్వారా సుమారు 8వేల ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయి. అయితే ఇంతలో ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో ఆ పనులు మందగించాయి.

**ఎస్‌హెచ్‌జీ సొమ్ముపైనా తలనొప్పులే..**

గృహ నిర్మాణ లబ్ధిదారులుగా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులను ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వం రూ.35 వేలు ప్రోత్సాహకాన్ని సమకూర్చింది. సదరు సొమ్ము విడుదలైనప్పటికీ వాటిని సకాలంలో కాంట్రాక్టర్లకు చెల్లించకపోవడంతో పనులు సాగడం లేదు. పెద్ద ఎత్తున సొమ్ము కార్పొరేషన్ ఖాతాల్లోనే ఉండిపోయిందంటున్నారు. కాగా బేస్‌మెంట్ సమయంలో రూ.35 వేలు సొమ్ము విడుదల చేయాల్సి ఉండగా అధికారులు సకాలంలో స్పందించడం లేదంటూ కాంట్రాక్టర్లు గగ్గోలు పెడుతున్నారు. ఎస్‌హెచ్‌జీ సొమ్ము ఉందన్న ధీమాతో ఇళ్లు నిర్మించాల్సిన కాంట్రాక్టర్లు ఇప్పుడు డబ్బులు రాక లబోదిబోమంటున్నారు.

**2025 మార్చి వరకే**

ప్రస్తుత నిర్మాణలను వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి పూర్తి చేయాల్సి ఉంది. అప్పటిలోగా పూర్తి కాకపోతే పీఎంఏవై పథకం ద్వారా వచ్చే నిధులు వెనక్కి వెళ్లిపోతాయని అధికారులే చెప్తున్నారు. కేంద్ర వాటాగా లబ్ధిదారునికి రూ.1.5 లక్షల చొప్పున విడుదల కావాల్సి ఉంది. ఈ సొమ్మును నాలుగు విడతల్లో విడుదల చేయాల్సి ఉంటుంది. అక్కడ చేపట్టిన సుమారు 8 వేల ఇళ్లలో చాలా వరకు పునాది నుంచి వివిధ స్థాయిల్లో సాగుతున్నాయి. వచ్చే 4 నెలల వ్యవధిలో ఆ నిర్మాణాలను పూర్తి చేస్తే తప్ప కేంద్రం నుంచి నిధులు విడుదల కావు. ఇదే కొనసాగితే లబ్ధిదారులకు ప్రభుత్వ సహకారం ఉండదు. అసలే డబ్బులు లేక ఇళ్లు నిర్మించుకోలేకపోతున్న లబ్ధిదారులు కేంద్ర నిధులు కూడా రాకపోతే మరింత అవస్థలు పడాలి.

**మౌలిక సదుపాయాల కొరత**

కొమరగిరి లే అవుట్‌లో ఇప్పటికే కొందరు లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకున్నారు. అక్కడ ప్రధాన, అంతర్గత రహదారులు, మంచినీటి సరఫరా వంటి కనీస సదుపాయాలు కూడా కొరవడ్డాయి. దీంతో మిగిలిన లబ్ధిదారులు వారి నిర్మాణాలు పూర్తిచేసుకోవడంలో పునరాలోచనలో పడ్డారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి వారం హౌసింగ్‌డే పేరిట అధికారులంతా కొమరగిరిని సందర్శించి గృహ నిర్మాణాలను పరుగులు పెట్టించేవారు. కొత్త ప్రభుత్వం వచ్చాక వాటిపై సమీక్షలు కానీ, పర్యవేక్షణలు కానీ లేకపోవడం విమర్శలకు తావిస్తోంది.

> **లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తాం**
>
> గృహ నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు లబ్ధిదారుల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. ఎస్‌హెచ్‌జీల ద్వారా విడుదల కావాల్సిన సొమ్మును లబ్ధిదారుల వివరాలు అందగానే క్లియర్ చేస్తాం.
>
> **కేటీ సుధాకర్**, అదనపు కమిషనర్, నగరపాలక సంస్థ

## ఓటరు అవగాహన సదస్సు



ఓటుహక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

**కాకినాడ రూరల్:** స్థానిక రాజీవ్‌గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, సైన్స్ ఎంబీఏ, ఎంసీఏ కళాశాలలో ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా 'స్వీప్ స్పెషల్ డ్రైవ్ ఫర్ యూత్ ఎన్‌రోల్‌మెంట్' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్టు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.వెంకటరావు తెలిపారు. జాయింట్ సీఈవో మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు ఒక బలమైన ఆయుధమన్నారు. ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, అదే సమయంలో మరణించిన వారి ఓటును కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తే ఎన్నికలు సజావుగా జరుగుతాయన్నారు. కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.మల్లిబాబు మాట్లాడుతూ జనవరి 2025 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని సూచించారు. డైరెక్టర్ వెంకటరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి చేత ఓటరుగా నమోదు చేయించడం మన బాధ్యతని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ మండల తహసీల్దార్ ఎస్ఎల్ఎస్ కుమారి, సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సప్త శనివార వ్రతంతో కలిదోష నివారణ



శ్రీవారి జపయజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

**బోట్‌క్లబ్:** సప్త శనివార వ్రతంతో కలిదోష నివారణ, జన్మ జన్మాంతర ప్రారబ్ధకర్మల దోష విముక్తి కలుగుతుందని భోగిగణపతి పీఠం వ్యవస్థాపకుడు దూసర్లపూడి రమణరాజు అన్నారు. భోగి గణపతి పీఠంలో శనివారం పదేళ్ల వయసు ఉన్న బాలసుందరిలతో ప్రత్యేకంగా వ్రత పూజ నిర్వహించారు. ధనుర్మాసంలో గోదాదేవికి ప్రీతికరమైన శ్రీరంగనాథుని సేవగా కన్యలతో శ్రీవారి వ్రత పూజ జరుగుతుందన్నారు. తొలుత శ్రీవారి జపయజ్ఞ కార్యక్రమంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అయ్యప్ప ఆలయ ప్రతిష్ఠాపనోత్సవాలు

**బోట్‌క్లబ్:** స్థానిక రిజర్వులైన్ అయ్యప్పస్వామి ఆలయం ప్రతిష్ఠాపన దిన మహోత్సవాలు ఈ నెల 24 నుంచి 26 వరకూ జరుగుతాయని ఆలయ పర్సన్ ఇన్‌చార్జి గోపాలకృష్ణ శనివారం విలేకర్లకు తెలిపారు. 26న గణపతి హోమం, శాంతి హోమం, మహా పూర్ణాహుతి, చక్రస్నానం, అలంకార పూజ, దీపోత్సవం, పుష్పాభిషేకం జరుగుతాయన్నారు. భక్తులు, అయ్యప్పదీక్షాధారులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

**అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు**

**బోట్‌క్లబ్:** స్థానిక పేర్రాజుపేటలోని ఎస్‌వీ సాయిబాబా గురుస్వామి పీఠంలో శనివారం అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి అష్టోత్తర పూజ నిర్వహించారు. అయ్యప్పస్వామి శరణుఘోషతో ఆ ప్రాంతమంతా మార్మోగింది.



ప్రత్యేక అలంకరణలో అయ్యప్పస్వామి

**కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరే రైళ్లు**

| ట్రైన్ నం. | స్టేషన్ | గమ్య స్థానం | వెళ్లే సమయం | వచ్చే సమయం |
|---|---|---|---|---|
| 17258 | కాకినాడ పోర్టు | విజయవాడ (డైలీ మెము) | 04.20 | 23.03 |
| 17267 | కాకినాడ పోర్టు | విశాఖపట్నం (డైలీ మెము) | 04.45 | 21.28 |
| 12755 | కాకినాడ పోర్టు | భావనగర్ (భావనగర్)గురు | 05.50 | 16.48 |
| 17206 | కాకినాడ పోర్టు | సాయినగర్ (షిర్డీ) సోమ, బుధ, శని | 06.10 | 18.55 |
| 17221 | కాకినాడ పోర్టు | లోకమాన్య తిలక్ (ఎల్‌టీటీ) బుధ, శని | 09.10 | 13.43 |
| 17655 | కాకినాడ పోర్టు | పుదుచ్చేరి (సర్కార్) ఆది, బుధ, గురు | 14.40 | 09.10 |
| 17644 | కాకినాడ టౌన్ | చెంగల్‌పట్టు (సర్కార్) సోమ, మంగళ, శుక్ర, శని | 14.40 | 09.10 |
| 17250 | కాకినాడ టౌన్ | తిరుపతి డైలీ | 15.15 | 11.45 |
| 17210 | కాకినాడ టౌన్ | బెంగళూరు (శేషాద్రి) డైలీ | 17.25 | 06.45 |
| 12737 | కాకినాడ పోర్టు | లింగంపల్లి (గౌతమి) డైలీ | 19.20 | 06.58 |
| 07445 | కాకినాడ టౌన్ | లింగంపల్లి (స్పెషల్)సోమ బుధ, శుక్ర | 20.10 | 07.10 |

**కరప మండల గ్రామ సర్పంచ్‌లు, గ్రామకార్యదర్శులు**

ఎం.అనుపమ, ఎంపీడీఓ 9346790319,
పెంకే శ్రీలక్ష్మి, ఎంపీపీ 9908778808

| గ్రామం | సర్పంచ్ | | కార్యదర్శి | |
|---|---|---|---|---|
| అరట్లకట్ట | గోపి సత్యవేణి | 7993605566 | వై.రామ్‌జీ | 7416299365 |
| జి.భావారం | రొక్కాల గనిరాజు | 9502319888 | కె.సంతోష్ మహదేవశర్మ | 9666731272 |
| గొడ్డటిపాలెం | గోన అనూష | 8247395677 | పి.త్రిమూర్తులు | 9912985999 |
| గొర్రిపూడి | కానూరి రమాదేవి | 6301293869 | కేఎస్ఎస్ సుధారాణి | 9441031469 |
| | | | ఎస్.వీరబాబు | 9959327477 |
| కరప | సాదే ఆశాజ్యోతి | 9532066467 | యు.నిర్మలాదేవి | 9705687699 |
| కొరిపల్లి | పలివెల నాగేశ్వరరావు | 9666375249 | ఆర్.సుబ్బలక్ష్మి | 9640833799 |
| కూరాడ | రావుల సూర్యచంద్రావతి | 9014124070 | ఎం.దుర్గాప్రసాద్ | 9494894376 |
| నడకుదురు | దేగల లలితకుమారి | 9666566235 | వి.గోపాలకృష్ణ | 9491369021 |
| | | | కె.వరిజ | 9676476445 |
| పాతర్లగడ్డ | నాగిరెడ్డి ఏసుబాబు | 9948445419 | పి.సుధాకర్ | 8309460718 |
| పెదకొత్తూరు | చింతా నాగలక్ష్మి | 9848295290 | పి.సునీల్ | 9705804540 |
| పెద్దాపురప్పాడు | బిరుదా సరస్వతి | 7993903954 | ఎం.వీరభద్రరావు | 9248356675 |
| సిరిపురం | నున్న సుజాత | 9989417657 | డి.దుర్గాభవాని | 9491729558 |
| వాకాడ | అడబాల సత్య | 9951975888 | పి.సునీల్ | 9705804540 |
| వలసపాకల | వాసంశెట్టి రామారావు | 9553395145 | ఎం.విజయలక్ష్మి | 9912495319 |
| వేళంగి | సవిలే నీలిమ | 8790503563 | పి.వీరభద్రరావు | 7702400927 |
| విజయరాయుడుపాలెం | వి.సీతారామరాఘవ | 9182824192 | ఎస్.వీరబాబు | 9959327477 |
| యండమూరు | మార్రెళ్ల శ్రీనివాసరావు | 8688433626 | పిఎస్‌వీఆర్ బహ్మానందం | 9912697957 |
| జెడ్.భావారం | కొత్త నాగలక్ష్మి | 9014074678 | వి.శ్రీదేవి | 9490710952 |
| పెనుగుదురు | రెడ్డిపల్లి వెంకటమాధవి | 8498033555 | బి.చంద్రకళ | 7036554234 |
| గురజనాపల్లి | అనుసూరి శ్రీనివాసరావు | 9640273737 | ఎంవీఎస్ఎస్ఎన్ సురేష్ | 9949859045 |
| కొంగోడు | నక్కా అప్పలస్వామి | 9494106999 | పి.వీరభద్రరావు | 7702400927 |
| వేములవాడ | కమిడి మంగాదేవి | 9959570866 | పి.ఉమామహేశ్వరి | 9848914135 |
| ఉప్పలంక | బొమ్మిడి నయోమి | 6305247836 | ఎం.భవాని | 7989606142 |

# ఉత్సాహంగా వన సమారాధనలు

**కరప:** పవిత్ర కార్తిక మాసం సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో కార్తిక వన సమారాధనలు నిర్వహించారు. గ్రామాల్లోని మామిడితోటల్లో చిన్నారులు, యువకులు, పెద్దలు కల్సి ఆట, పాటలతో, కేరింతలతో సందడి నెలకొంది. వివిధ సామాజికవర్గాల వారు ఉసిరిచెట్టుకు పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గొర్రిపూడి, నడకుదురు తదితర గ్రామాల్లో కార్తిక వన సమారాధనలు నిర్వహించారు. గొర్రిపూడి గ్రామంలో జరిగిన వన సమారాధనలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి కురసాల కన్నబాబు, మాజీ ఉపసర్పంచ్ చీకాల సుబ్బారావు, కె.హరిబాబు, మేడిశెట్టి సత్తిబాబు, ఎర్రంనీడి సుబ్రహ్మణ్యం, శ్రీపాదం వెంకటరమణ, ఊబా కిశోర్, నక్కా సత్తిబాబు, కొత్త రవి తదితరులు పాల్గొన్నారు.



గొర్రిపూడిలో నిర్వహించిన కార్తిక వన సమారాధనలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కన్నబాబు

**నేడు కాపు వన సమారాధన**

**కాకినాడ రూరల్:** కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ఆంధ్ర కాపు సద్భావన సంఘం, కాపునాడు ఆధ్వర్యంలో కాకినాడలో ఆదివారం కాపు వన సమారాధన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. నగరంలోని ఎన్ఎఫ్‌సీఎల్ రోడ్డులో నున్న శుభం కాపు కల్యాణ మండపంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఉదయం 8.30 గంటలకు అల్పాహారం, కాఫీ, టీ, 9 గంటలకు శమీ పూజ, 10 గంటలకు మహిళలు, పిల్లలకు క్విజ్, సాంస్కృతిక, క్రీడా పోటీలు, 11 గంటల నుంచి భోజనం ప్రారంభమవుతాయని ఆహ్వాన కమిటీ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం 12గంటల నుంచి పరిచయ కార్యక్రమం, సన్మానాలు, 2 గంటలకు విజేతలకు బహుమతులు ప్రదానం చేపట్టనున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని కాపు, తెలగ, బలిజ, ఒంటరి సోదర సోదరీమణులు, వివిధ రంగాలలో స్థిరపడిన సామాజికవర్గ ప్రముఖులు హాజరవ్వాలని సంఘ అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు, గౌరవ అధ్యక్షుడు బసవా ప్రభాకరరావు, ప్రధాన కార్యదర్శి చిట్నీడి శ్రీనివాస్ కోరారు.

**ఒకటిన బీసీ ఉద్యోగుల వన సమారాధన**

**బోట్‌క్లబ్:** కాకినాడ జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 1న అచ్చంపేటలోని ఎంఎస్ఎన్ పీజీ సెంటర్ వద్ద వన సమారాధన నిర్వహిస్తున్నట్లు సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ గుత్తుల వీరబ్రహ్మం తెలిపారు. స్థానిక గెద్దాడ ఎన్‌క్లేవ్‌లో శనివారం వనసమారాధన ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించారు. బీసీల్లో ఉన్న అన్ని కులాల వారు ఐక్యంగా ఉండి మన హక్కులు కోసం పోరాడాలన్నారు. బీసీ కుల గణన కచ్చితంగా జరగాలని అభిప్రాయపడ్డారు.



వన సమారాధన ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న బీసీ వర్గ ప్రముఖులు

ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు రామానుజం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గెంటి రాధాకృష్ణ, ఆర్థిక కార్యదర్శి వాసంశెట్టి కామేశ్వరరావు, న్యాయ సలహాదారు గెద్దాడ వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## బుద్ధావతారంలో సీతారామస్వామి



**బోట్‌క్లబ్:** రజత చిన్న దశవతార అలంకార ఉత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక మెయిన్‌రోడ్డులో ఉన్న సీతారామస్వామి బుద్ధావతారంలో దర్శనమిచ్చారు. అర్చకులు స్వామి వారికి ఉదయం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ ఢీకొని చిన్నారికి గాయాలు

**కరప:** గొర్రిపూడి వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మూడేళ్ల చిన్నారికి తీవ్ర గాయాలపాలై కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. పోలీసుల కథనం మేరకు కరప మండలం గొర్రిపూడి గ్రామానికి చెందిన పీరుగాని పుల్లారావు మార్కెట్ సెంటర్‌లో చికెన్ షాపు నిర్వహిస్తుంటాడు. అతని మూడేళ్ల కుమార్తె వెంకట రమణశ్రీ షాపువద్దకు నడచుకుంటూ వస్తుండగా మోటార్ సైకిల్‌పై వస్తున్న వ్యక్తి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో గాయపడిన చిన్నారిని చికిత్స కోసం కాకినాడ తరలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సునీత తెలిపారు.

## మోటార్ సైకిల్ చోరీ

**కరప:** ఇంటి ముందు పార్క్ చేసిన మోటార్ సైకిల్ చోరీకి గురైంది. పోలీసుల కథనం మేరకు మండలం పెదకొత్తూరు గ్రామానికి చెందిన గొల్లపల్లి సంజయ్‌కుమార్ పాలిటెక్నిక్ చదువుతున్నాడు. శుక్రవారం కాకినాడ షోరూమ్‌లో సుజుకి యాక్సిస్–125 మోటార్ సైకిల్‌ను కొనుగోలు చేశాడు. అనంతరం అదే రోజు రాత్రి పెదకొత్తూరులోని తన ఇంటివద్ద పార్క్ చేశారు. శనివారం ఉదయం చూసేసరికి బైక్ కనిపించలేదు. దీంతో బాధితుడు పరిసర గ్రామాల్లో గాలించినా కనబడక పోవడంతో కరప పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ టి.సునీత కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎక్కువ కేసులు పరిష్కరించండి



మాట్లాడుతున్న అదనపు జడ్జి కమలాదేవి. చిత్రంలో న్యాయమూర్తులు హరినారాయణ, నిఖిత



రికార్డులను పరిశీలిస్తున్న మేజిస్ట్రేట్ శ్రీదేవి

- జిల్లా జడ్జి కమలాదేవి

**కాకినాడ లీగల్:** వచ్చే నెల 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించాలని మూడో అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ పి.కమలాదేవి అన్నారు. శనివారం కోర్టు హాల్లో బీమా కంపెనీ అధికారులు, బీమా కంపెనీ తరఫున కేసులు చేసే న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అదాలత్‌లో బీమా కంపెనీ సంబంధించిన, ఎక్కువ కేసులు రాజీ చేసేలా కక్షిదారులను ప్రోత్సహించాలన్నారు. అలాగే సివిల్, క్రిమినల్, ప్రీ లిటిగేషన్ కేసులు గుర్తించి అధిక సంఖ్యలో పరిష్కరించాలని సూచించారు. కక్షిదారులకు కేసు రాజీలపై ప్రయోజనాలను వివరించాలని సూచించారు. సమావేశంలో నాలుగో అదనపు జిల్లా జడ్జి ఎం.హరినారాయణ, ఆరో అదనపు జిల్లా జడ్జి ఆర్‌వీ నిఖిత పాల్గొన్నారు.

**నైట్ షెల్టర్ న్యాయమూర్తి పరిశీలన**

**కాకినాడ లీగల్:** కాకినాడ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా స్థానిక రామారావుపేటలోని నైట్ షెల్టర్ హోంను మూడో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ డి.శ్రీదేవి శనివారం సందర్శించారు. హోమ్ పరిసర ప్రాంతాలు, రిజిస్టర్లను న్యాయమూర్తి పరిశీలించారు. ఈ నైట్ షెల్టర్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. వసతి కేంద్రంలోకి వచ్చిన వారితో మాట్లాడి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో రెండు బస్సులు ఢీ



ప్రమాదంలో దెబ్బతిన్న బస్సులు

- దెబ్బతిన్న వాహనాలు

**కాకినాడ క్రైం:** కాకినాడలోని పూలే జంక్షన్‌లో శనివారం ఉదయం రెండు ఆర్టీసీ బస్సులు పరస్పరం ఢీకొని తీవ్రంగా దెబ్బతిన్నాయి. సంబంధిత వివరాలిలా ఉన్నాయి. రాజమహేంద్రవరం నుంచి కాకినాడకు వస్తున్న ఆర్టీసీకి చెందిన ఓ అద్దె బస్సు (హయ్యర్ బస్సు) కాకినాడ పూలే జంక్షన్‌లో అతి వేగంతో వెళ్తూ కాకినాడ నుంచి అమలాపురం వెళ్తున్న మరో పల్లె వెలుగు బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం వాటిల్లకపోయినా రెండు బస్సులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. హయ్యర్ బస్ నడుపుతున్న చిన్ని ఈ ప్రమాదానికి కారకుడు కావడంతో కాకినాడ త్రీ టౌన్ పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు. చిన్ని ప్రైవేటు డ్రైవర్ కాగా మరో బస్సు డ్రైవర్ ప్రసాద్ ఆర్టీసీ రెగ్యులర్ డ్రైవరు.